

ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 4 నవంబర్ 2025 | పేజీలు : 10

# గత పాలకుల అసమర్థత వల్ల
# ప్రాజెక్టులు పూర్తికాలే





- రెండేళ్ల కాలంలో.. టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అందజేస్తాం
- ప్రపంచంలోనే ఎక్కడా లేని టన్నెల్? టెక్నాలజీతో పనుల నిర్వహణ
- టన్నెల్? పూర్తయితే 30 టీఎంసీలతో 3 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు
- నల్గొండ జిల్లాలో 30 లక్షల మందికి త్రాగునీరు.. ఫ్లోరైడ్ సమస్యను అధిగమిస్తాం
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్? రెడ్డి
- ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుపై.. హరీష్ రావు అవాస్తవ ఆరోపణలు మానుకోవాలి
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ...**

ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ నీటికి సంబంధించి ఈ మధ్యలో కురిసిన భారీ వర్షాలకు నల్లమల్ల అడవిలోని నక్కలమండలి రిజర్వాయర్?లో మల్లాపాడు తండా, కేత్యా తండాలో ఆర్? అండ్ ఆర్ ప్యాకేజీ చేపట్టాలని సభలో ముఖ్యమంత్రిని కోరారు. అదే సమయంలో వర్షాల వల్ల నష్టపోయిన తండావాసులకు నష్టపరిహారం అందించాలని సభలో కోరారు.



**నాగర్ కర్నూల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్–ఎల్‌బీసీ)లో సొరంగ మార్గంలో పనులను ఎలాంటి పరిస్థితుల్లోనూ, రెండేళ్ల కాలంలో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి సొరంగం పనులు, పూర్తి చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లిలో హెలీ మాగ్నేటిక్ సర్వేకు సంబంధించిన సర్వే హెలికాప్టర్?తో పాటు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న వివరాలు, అందుకు సంబంధించిన పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్? కుమార్? రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పరిశీలించారు. దీంతో పాటు టన్నెల్?లో చేపట్టబోయే పనులకు సంబంధించి వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకం పనుల పునరుద్ధరణలో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే వివరాలను ముఖ్యమంత్రి, మంత్రుల బృందంకు సవివరింగా సంబంధిత అధికారులు . ఈ సర్వే నేషనల్ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్‌ఐ) శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని...హెలికాప్టర్‌కు ప్రత్యేకంగా అమర్చిన ట్రాన్స్‌మీటర్‌తో సర్వే నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అప్పట్లో పది కిలోమీటర్ల టన్నెల్‌ను సైతం అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పూర్తి చేయాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయంలో కేసీఆర్?, హరీష్? రావులు ఈ ప్రాజెక్టును పక్కన బెట్టారని. అందుకు కారణం వారికి రావాల్సిన పర్సెంటేజీ రాదని చేయలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ఈ విషయంలో అప్పటి సీఎం చంద్రశేఖర్ రావు కుటిల నీతితో వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ టన్నెల్ ప్రస్తుతం రూ. 4,600 కోట్లత. ఈ నేపథ్యంలో అత్యంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీరు తీసుకెళ్ళే టన్నెల్ ఎక్కడా లేదని తెలిపారు. ఈ పనులు చేపట్టిన క్రమంలో ఎనిమిది మంది చనిపోయారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 9.8 కిలోమీటర్లు టన్నెల్ పనులు కావాల్సి ఉంది వీటిని మంత్రి వర్గంలో ఆమోదించడం జరిగిందన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి హరీశ్? రావు చిల్లరమాటలు మానేయాలని... ఇప్పటికైనా హరీశ్ రావు మారాలన్నారు. ఈ ప్రాంతం నుంచి తనతో పాటు మంత్రులు అధికారంలో ఉండి కూడా ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు డిసెంబర్ 31 లోపల ప్యాకేజీలు అందజేస్తామన్నారు.

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...**

అందరి దృఢ సంకల్పంతో రెండేళ్ళలో ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేయాలని ముందుకెళు_న్నాం. ఈ టన్నెల్ పూర్తయితే శ్రీశైలం ప్రాజెక్టు కంటే ఎక్కువగా నీరు వచ్చి ఇబ్బందులు లేకుండా ఉంటుంది. అలాగే గతంలో ఎస్–ఎల్‌బీసీ పనుల్లో ఎనిమిది మందిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యాధునికమైన హెలిబోన్ ఎలక్ట్రిక్? టెక్నాలజీ ద్వారా 44 కిలోమీటర్ల వరకు హెలీకాప్టర్ ద్వారానే జరుగుతుంది. భారత ఏరియల్ ఎలక్ట్రికల్ మ్యాగ్నెటిక్ సర్వే ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడే ప్రథమం... అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తిరిగి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడం జరుగుతుంది. ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన భారతదేశం లోనే టన్నెలింగ్ మెథడ్‌లో నైపుణ్యం ఉన్న వారిని ఎంచుకొని భారత సైన్యానికి ఇంజనీరింగ్ చీఫ్ అయిన జనరల్? హరిపాల్ సింగ్, ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ తెలంగాణకు డిప్యూటేషన్‌పై ఈ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...**

ప్రభుత్వం వచ్చిన తర్వాత తానే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాను ఫ్లోరైడ్ నుంచి కాపాడాలని ఎన్నోసార్లు మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎస్ఎల్‌బీసీ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగకుండానే ఈ ప్రాజెక్టుకు ఎంత ఖర్చయినా పూర్తి చేయాలని సంకల్పిం చారని ఇది ఆనందకరమన్నారు. మూడు లక్షల ఎకరాలతో పాటు... ఫ్లోరైడ్ లేకుండా చేయడానికి ఇది ఎంతో గాను ఉపయోగపడుతుందన్నారు.

# పోలీసులు,మీడియా సమాజ సేవలో భాగస్వాములు:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్







**గద్వాల నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**బ్యాటింగ్‌తో ఉత్సాహంగా పోలీస్–ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైంది.జోగులాంబ గద్వాల్ జిల్లాలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం జిల్లా పోలీస్ మరియు ప్రెస్ వర్గాల మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగింది.ఈ మ్యాచ్‌కు ప్రధాన అతిథులుగా జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్,జిల్లా పోలీసు అధికారి టి.శ్రీనివాసరావు, హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ మాట్లాడుతూ, పోలీసు శాఖ మరియు మీడియా సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన భాగస్వాములని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో,అవగాహన పెంపొందించడంలో ఇరువురూ కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ వంటి కార్యక్రమాలు పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తాయని తెలిపారు.క్రీడల ద్వారా శారీరక%–%మానసిక ఉల్లాసం పెంపొందుతుందని,టీమ్ స్పిరిట్ పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,పోలీసులు మరియు మీడియా సమాజ నిర్మాణంలో కీలకమైన వర్గాలని,ప్రజల సేవలో ఇరువురు ఒకే ధ్యేయంతో కృషి చేస్తున్నారని తెలిపారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అవగాహన, స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.మ్యాచ్‌లో టాస్ గెలిచిన ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేయగా,12 ఓవర్లలో 63 పరుగులు సాధించింది.అనంతరం బ్యాటింగ్ చేసిన జిల్లా పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుని విజేతగా నిలిచింది.తరువాత జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో విజేత,రన్నర్ జట్లకు ట్రోఫీలు,జట్టు సభ్యులకు మెమెంటోలు,అలాగే “బెస్ట్ బ్యాట్స్‌మన్”, “బెస్ట్ బౌలర్”, “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్” అవార్డులను జిల్లా ఎస్పీ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్,ఎస్బీ ఇన్స్పెక్టర్ రవి,గద్వాల్ సి.ఐ శ్రీను,అలంపూర్ సి.ఐ రవి బాబు,పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్,ఆర్.ఐ వెంకట్,హరీఫ్,వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పాత్రికేయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వల్లూరులో ఎస్సీ హాస్టల్ లో సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు







**- హాస్టల్ ను సందర్శించిన పిడిఎస్ యు,పి వై ఎల్ నాయకులు**

**- ఆర్వో వాటర్ ప్లాంట్ చెడిపోయి సంవత్సరం పట్టించుకోని అధికారులు**

**- శుభ్రమైన నీటిని అందించలేకపోతున్న ప్రభుత్వం కాంపౌండ్ లోనే ట్రాన్స్ఫర్ ఉండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు**

**-వెంటనే మార్చాలని విద్యార్థులు కోరారు**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 03: వల్లూరు ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన విద్యార్థి సంఘ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులకు సెప్టిక్ ట్యాంకులు నిండిన అధికారులు ఖాళీ చేయించడంలో విఫలమయ్యారు రెండు సెప్టిక్ ట్యాంకుల నిండడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.వాటిని ఖాళీ చేయించలి బాత్రూంలకి డోర్లు లేవని వెంటనే డోర్లను ఏర్పాటు చేయాలి అక్కడ వర్కర్ ఒక్కరు ఉండడం చేత భోజనం చేయడం మరియు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం లో ఇబ్బందులు గురవుతున్నారని హాస్టల్ వర్కర్ ఇబ్బందులను తెలియడం జరిగింది.

వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమము లో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలింపాష,పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, పాలుగోన్నారు

## గన్ముక్లా గ్రామంలో ధ్వాజ స్తంభ మహోత్సవం



**ధన్వాడ నవంబర్ 3 (ప్రజా జ్యోతి)** ధన్వాడ మండల పరిధిలోని గుణ్ముక్ల గ్రామంలో శివాలయ గుట్ట పై శివాలయం ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ఆడపడులు యువకులు చిన్నారులు భక్తి భక్తిశ్రద్ధలతో శివయ్య ను ఆరాధించారు ఈ కార్యక్రమని కీ ముఖ్యఅతిథిగా నాగు రావ్ నామాజీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ రథం పాండ్ రెడ్డి మల్లప్ప గోవర్ధన్ మండల అధ్యక్షుడు శివరాజ్ రాంచంద్రయ ప్రవీణ్ రెడ్డి క్రిష్ణయా రవి కుమార్ గురనాథ్ రెడ్డి బీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో చేర్చాలి



**రేవల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి)** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రేవల్లి మండల తహసిల్దార్ లక్ష్మీదేవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థలు రిజర్వేషన్ బిల్లులు 9వ షెడ్యూల్ చేర్చాలని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రేవల్లి మండల అధ్యక్షుడు బైండ్ల ఎల్ల స్వామి, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కోశాధికారి గురుగల కుర్మయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి తలపునూరు గ్రామ ఉపాధ్యక్షుడు వడ్డేమాన్ సుల్తాన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఇన్చార్జ్ వాడల కురుమన్న, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ...



**మాగనూర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన టువంటి 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం మాగనూర్ గ్రామ పెద్ద చెరువులో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం 78000 చేప పిల్లలు వదిలారు.కార్యక్రమనికి నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప, మత్స్య పరిశ్రమల సహకార సంఘం గ్రామ అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు ,జిల్లా డైరెక్టర్ గేట్ హనుమంతు,ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్,అనిల్ కుమార్, గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు దండు ఆనంద్, కార్యదర్శి గడ్డం నరేష్ ,డైరెక్టర్ దండు బసవరాజ్, బులిమేని దేవప్ప ,వర్కూర్ ఆంజనేయులు ,వాకిటి శ్రీనివాసులు ,వాకిటి వెంకటయ్య ,పుంజనూరు మహాదేవ్ టప్ప రమేష్,దండు వంశీ, కోల్పూర్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదా.**

**విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ కట్ట శ్రీనివాస్.**



**కొల్లాపూర్ నవంబరు 3 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన పెండింగ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని కొల్లాపూర్ టౌన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ కట్ట శ్రీనివాస్. అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పౌష్టికాహారం లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గురుకుల హాస్టల్ లో అనారోగ్యం పాలవుతున్నారని ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు అనేకమంది మరణాలు విద్యార్థు తల్లిదండ్రుల కన్నీటి ఊసలు కనపడతలేవా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడట లేదా ఇప్పటికైనా గురుకుల పాఠశాలలో ప్రభుత్వము సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే పాఠశాలలను అదునులోకి తీసుకొని మళ్లీ ఇలా జరగకుండా అరికట్టాలని తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం అధికారుల పైన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మేస్ చార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి రాజకీయాలపై దృష్టి కాకుండా విద్యార్థుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదా అని ప్రజా పాలన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని మాట్లాడారు లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న పాఠశాల విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాస్తా రోకలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు భారత రాష్ట్ర సమితి పార్టీ అండగా ఉంటుందనిఆయన పేర్కొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డు రోడ్డుపై మొక్కజొన్న రైతుల ధర్నా

**రైతు పొలాన్ని నాలుగు నెలలు దున్ని విత్తనాలు వేసి పంటలు పండించి.**

**వ్యవసాయ మార్కెట్ కు పండించిన ధాన్యాన్ని తెస్తే అక్కడ కొనుగోలు చేయని అధికారులు.**

**కాంగ్రెస్ ప్రభుత్వము రైతులను హరి గోస పెడుతున్న ప్రజా పాలన ప్రభుత్వం.**

**బిఆర్ఎస్ పార్టీ తాలూకా నాయకులు సురేందర్ రావు.**





**కొల్లాపూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి.** వివిధ గ్రామాలలో రైతులు పొలాలను నాలుగు నెలలు దుక్కి దున్ని విత్తనాలు వేసి యూరియా బస్తాల కొరకు తిండి లేక రాత్రిపూట ఫర్టిలైజర్ షాపులో ముంగట క్యూలో నిలబడి పడిగాపులు కాసిన చివరికి అక్కడ దొరకకపోతే మళ్లీ ప్రైవేటు దుకాణంలో యూరియా బస్తాలను తీసుకొచ్చి మొక్కజొన్న పంటలను రైతులు పండించి.ఆధాన్యాన్ని కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ కు తీసుకువస్తే ఇక్కడ సింగల్ విండో సొసైటీ అధికారులు కొనుగోలు చేయలేక. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ.ప్రజాపాలన,అని బిఆర్ఎస్ పార్టీ తాలూకా నాయకులు సురేందర్ రావు రాష్ట్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రైతుల పట్ల ఇంతవరకు రైతు రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసింది. రైతుబంధు విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. రైతు పంట పొలాన్ని పండించడానికి పప్పులు తీసుకోవచ్చి పంట పండితే అప్పు తీర్చాలని సంతోషంతో రైతు పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక అనే మాట తప్ప రైతుల నోట్లో సున్నం కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధరలు లేక ఇంట్లో కుటుంబ పోషణ కోసం ఎన్నో ఇబ్బందులు హరిగోశలు ఎదుర్కొంటున్న రైతన్నలు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వము రైతుల దగ్గర ఎకరాకు 18 కింటాలు మొక్కజొన్నలను కొనుగోలు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందట రోడ్డుపై పటాయించిన ధర్నా కార్యక్రమం చేపట్టారు. రైతులు మొక్కజొన్నలు వ్యవసాయ మార్కెట్ కు మొక్కజొన్నలను ట్రాక్టర్ల పైన తీసుకువస్తే సింగల్ విండో అధికారులు కొనుగోలు చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహానికి గురై రైతులు. అక్కడనే బిటి రోడ్డుపైన రైతులు ధర్నాకు కూర్చున్నారు. వివిధ గ్రామాల నుంచి మొక్కజొన్న పంటను పండించిన రైతులు మార్కెట్ యార్డుకు ట్రాక్టర్లలో తీసుకువస్తే. మొక్కజొన్న పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తలేరని సింగల్ విండో వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డుపైన మొక్కజొన్న ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని రైతులు సింగల్ విండో అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు రైతులు ధర్నా చేస్తున్న విషయ ము తెలుసుకొని అక్కడికి వెళ్లి రైతుల దగ్గర చర్చించి. మీ సమస్యను ప్రభుత్వం పరిష్కరి స్తుందని రైతులకు సర్ది చెప్పి రైతులు ధర్నాను విరమించారు. రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ రావు డిమాండ్ చేశారు

## పోలీస్ ప్రజావాణికి 14 వినతులు



నాగర్ కర్నూల్ : నవంబర్ 03 ప్రజా జ్యోతినాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 14 మంది వినతులు వచ్చాయని అందులో తగున్యాయం గురించి 5, భూ సమస్యల గురించి 9 వినతులు వచ్చినట్లు ఎస్పీ కార్యాలయం అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించి సమస్యలు త్వరతగతిన పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.

## తుఫాన్ వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన సిపిఐ బృందం



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. ఇటీవల తుఫాను వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను మండల సిపిఐ అనుబంధం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వంక గోపాల్ సిపిఐ మండల కార్యదర్శి ఎం కురుమయ్య పరిశీలించారు తూముకుంట, బొల్లారం, కొర్లకుంట గ్రామాల్లో పంట నష్టాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలకు వంటలు నేల కరిచి నీళ్లలో నాని మొలకెత్తుతున్నాయని,పచ్చగా ఉండి పడిపోయిన చేల కంకులు తాలు పోయే పరిస్థితి ఉందన్నారు. పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ముందుగా కోసిన వరిచేలా ధాన్యం ఎక్కడ పోసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొల్లారంలో కేంద్రం తెరిచిన స్థలం సరిపోదు అన్నారు. తారపల్లి ఇల్లు తాగునీరు నీడ ప్రాథమిక చికిత్స కిట్టు ట్రాన్స్పోర్ట్ తదితర సౌకర్యాలతో కేంద్రాలు తెరవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి ఎం కురుమయ్య, నాయకులు కృష్ణయ్య వేమన్న వెంకటయ్య శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలు త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్ నవంబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓఎ (కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు దరఖాస్తులను పెండింగ్ లో నుంచకుండా తేరగా పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు. ఆయా శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను నెల మొదటి వారం లో తనిఖీ చేసి విద్యా ఐ అప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఐ కె.పి, పి.ఏ.సి.ఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనీస సౌకర్యాలను, కొనుగోలు కేంద్రాలలో కావలసిన సదుపాయాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రారంభించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొనని లబ్ధిదారులను రద్దు చేసి వారి స్థానంలో స్థానిక శాసన సభ్యులతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి కొత్త గా ప్రతిపాదనలను పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# సత్యసాయి డెంటల్ సేవాదళ్ డాక్టర్లచే డెంటల్ క్యాంప్

కొల్లాపూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి. పట్టణ పరిధిలో ఉన్న ఆర్ ఐ డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందుఉదయము 10:30 నుండి సాయంత్రం 5 గంటల 30 ని ముల వరకు సత్యసాయి మెడికల్ క్యాంపు నిర్వహిస్తారు.సత్య సాయి డెంటల్ సేవా కార్యక్రమానికి మండలాధికారి. ఎంఈఓ ఆర్ ఐ డి జనరల్ సెక్రెటరీ ఆయన మదన్, సత్య సాయి డెంటల్ సేవాదళ్ డాక్టర్స్ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ డెంటల్ క్యాంపు పూర్వపు విద్యార్థులైన ఆర్ ఐ డి. అల్యూమిని మరియు సత్య సాయి సేవా డెంటల్ డాక్టర్స్ 1. డాక్టర్ రాధిక కిరణ్ 2. డాక్టర్



రవళిక.3. డాక్టర్ సమిత.4. డాక్టర్ హేమంషూ కొల్లాపూర్ లోకల్ డాక్టర్ అయినా శ్యాం ప్రసాద్, సత్య సాయి మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ డి విష్ణువర్ధన్ రావు, కొల్లాపూర్ మండల విద్యాధికారి. ఇమ్మానుయేలు, ఆర్ ఐ డి అల్యూమిని జనరల్ సెక్రెటరీ కె మదన్, ఆర్ ఐ డి స్కూల్ టీచర్స్, కొల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మరియు గర్ల్స్ పాఠశాల. ప్రధానోపాధ్యాయురాలు బి శోభారాణి, సత్య సాయి సేవాదళ్ సంబంధించిన టీమ్ మెంబర్ వి వి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆర్ ఐ డి మరియు జడ్పీహెచ్ఎస్. గర్ల్స్ బాయ్స్.విద్యార్థులకు దంత సంరక్షణకు సంబంధించిన విషయాలు విద్యార్థులకు చెప్పి వారికున్న పంటికి సంబంధించిన వ్యాధులను డాక్టర్ పరిశీలించనైనది.

# భారత్ అద్భుతమైన విజయం సాధించింది.

**భారత మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన.**

**రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘంఉపాధ్యక్షులు,**

**గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్.**

కొల్లాపూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి. మహిళల వన్ డే వరల్డ్ కప్ లో అద్భుతమైన విజయం సాధించిన జట్టును తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు, గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. మహిళల వన్ డే వరల్డ్




కప్ లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శన తో సమష్టి గా రాణించి ఫైనల్ లో గొప్ప విజయాన్ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టు కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు భారతీయులందరూ ప్రదర్శన చూసి పులకించిపోయారని, ప్రత్యేకించి ఈ విజయం దేశం లోని ప్రతి మహిళకు, బాలికకు గర్వ కారణం, స్ఫూర్తి దాయకమని ఆయన తెలిపారు. ప్రపంచానికి భారత శక్తి ఏమిటో చాటి చెప్పిన శుభ సందర్భమిది అని, దేశ మహిళా క్రికెట్ రాబోయే రోజుల్లో ఓ మేలి మలుపు తిరగడానికి ఈ అద్భుత విజయం పనిచేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విజయం పరంపర కొనసాగాలని కోరుకొంటూ కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్ కు, మిగతా జట్టు సభ్యులకు నా అభినందనలు తెలియ జేస్తున్నానని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## బాలల హక్కులు-రక్షణ చట్టాల పై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి నారాయణమ్మ




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వనపర్తి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళ సమాఖ్య భవనంలో గ్రామస్థాయి లో పనిచేస్తున్న వివో ఏ లకు మరియు గ్రామ సంఘం అవగాహన కార్యక్రమాన్ని జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి నరేందర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహ నిషేధ చట్టం-2006, బాలలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం-2012, పాఠశాల మరియు కళాశాల డ్రాపౌట్ అయిన బాలలపై ప్రత్యేక దృష్టి పెట్టుట విషయం వారు అన్నారు అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు, అత్యవసర సమయంలో బాలల కొరకు ఉపయోగించల్సిన టోల్ ఫ్రీ నంబర్లు 1098,112,100 అంశాలపైన అవగాహన కల్పించారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న అందరితో బాల్యవివాహలు జరగకుండా వాటిని పూర్తిగా అరికట్టేవిధంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి నరేందర్ సోషల్ వర్కర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ .లక్ష్మీ నారాయనమ్మ,మండల మహిళసమాఖ్య అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ మండల మహిళ సమాఖ్య సిబ్బంది నాగరాజు ,కాశినాథ్, వివో ఏ లు మరియు వివిధ గ్రామల గ్రామ సంఘం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం ఎస్ ఈ కే.వి నర్సింహా రెడ్డి



నాగర్ కర్నూల్ : నవంబర్ 03 ప్రజా జ్యోతి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఎస్ ఈ అన్నారు. సోమవారం తేదీ విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ఎస్ ఈ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు,రైతులు పాల్గొని వారి సమస్యలను రాత పూర్వకంగా అందించారు. ఈ కార్యక్రమంలో 8 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఇందులోని లూజ్ లైన్స్,ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్,పాత కేబుల్ వైర్లను మార్చుట గురించి దరఖాస్తులు వచ్చాయని ఇట్టి సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పనులు పూర్తి చేస్తామని ఎస్.ఈ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి డి.ఈ శ్రీధర్ శెట్టి,ఎస్ ఏ ఓ పార్థసారథి,ఏ డి ఈ శ్రీనివాసులు,ఏ.ఏ.ఓ,సబ్ డివిజన్ ఏ.ఈ లు పాల్గొన్నారు.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్లో కేసుల పరిష్కరణ

## ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) సోమవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ న్యాయవాదులతో మాట్లాడు నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ న్యాయవాదులకు ఈ సందర్భంగా తెలిపారు. పెండింగ్లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, యాక్ట్ కేసులు, మ్యాట్రిమోనియల్ వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, సివిల్ కేసులు మరియు బ్యాంక్ రికవరీ సూట్లకు సంబంధించి కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా న్యాయ మూర్తులకు మరియు న్యాయవాదులు అధికారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు న్యాయవాదులు తీసుకోవాలన్నారు. నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు తెలిపారు.

ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి. మనోజ్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు నారాయణపేట బార్ అస్సోసికేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పథకాల ద్వారా పేదవారికి లబ్ధి

## మునిసిపల్ మాజీ చైర్మన్ మేకల రమ్య నాగరాజు.



కొల్లాపూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో భాగంగా బోరబండ కాలనీలో ప్రచారం చేస్తున్న.కొల్లాపూర్ మండల ఎనన్.బెట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల నాగరాజు, మరియు కొల్లాపూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ మేకల రమ్య నాగరాజు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ స్టిక్కర్లు అతికించుకుంటూ ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ మేకల నాగరాజు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఏళ్లగా రేషన్ కార్డుల సమస్యలు రాష్ట్రంలో ఉన్నది. గ్రామాలలో కుటుంబాలకు రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని. దాని కారణంగానే ఈరోజు పేదవారి కడుపు నింపే ఈ మహోత్తర కార్యక్రమాన్ని చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు. అనంతరం పేదవారికి కనీస అవసరమైనటువంటి కూడు, గూడు, గుడ్డ లాంటి అవసరాల్లో అందిస్తున్న మొట్టమొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. సన్న బియ్యం.రెండవది ,ఇంది రమ్మ ఇల్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఇప్పటికే ఎందరో లబ్ధిదారులు వాటిని వినియోగించు కున్నందుకు సంతోషంగా ఉంది అని ఇలాంటి పథకాల ద్వారా పేదవారికి అనేక లబ్ధి చేకూరుతుంది.

# పోలీసు సిబ్బంది ప్రజల సౌకర్యం కోసం జిల్లా పోలీసు కార్యాలయంలో కొత్త లిఫ్ట్ ప్రారంభం



మహబూబ్ నగర్ నవంబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లా పోలీసు కార్యాలయంలో ఆధునిక సౌకర్యాల కల్పనలో భాగంగా నూతన లిఫ్ట్ను జిల్లా ఎస్పీ డి. జానకి సోమవారం ప్రారంభించారు. ఈ లిఫ్ట్ను హెటెరో ల్యాబ్స్ ఫార్ములేషన్స్ డైరెక్టర్ డాక్టర్ పి.ఆర్. భాస్కర్ రెడ్డి సహాయంతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రూ. 8.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, "పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా సిబ్బంది, అలాగే జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఈ లిఫ్ట్ ఎంతో సౌకర్యంగా ఉంటుంది. పోలీస్ శాఖకు సహకరిస్తూ ముందుకు వచ్చిన హెటెరో ల్యాబ్స్ సంస్థకు మరియు డాక్టర్ భాస్కర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా, ప్రైవేటు భాగస్వామ్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగితే పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెటెరో ల్యాబ్స్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఫణి రాజ కిరణ్, ఫైనాన్స్ హెడ్ రవి కిరణ్, కార్పొరేట్ ఆఫీస్ ప్రతినిధి అరుణ్, ఎస్పీ ఎన్.బీ రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏఓ రుక్మిణి భాయి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్ తదితరులు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి




గండీడ్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల కోసం గ్రామసభ నిర్వహించడం జరిగింది. రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని,రైతులు ఉపాధి హామీ పనులు పశువుల షెడ్, ఫారం ఫండ్స్ ,ల్యాండ్ లెవెలింగ్, పళ్ళ తోటలు, చేపట్టేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రవి ప్రకాష్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు వెంకటరెడ్డి రాములు అంజల్ రెడ్డి ,పి రాములు ఎన్ రాములు పి చెన్నయ్య హుస్సేన్ అలీ భద్రేశ్వర్ మల్లికార్జున్ గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం: ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



గండీడ్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి) ఈరోజు జూబ్లీహిల్స్ ప్రచార కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కోసం గెలుపు కోసం ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని అన్నారు. ప్రజలు బిజెపికి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డిని గెలిపించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

## ఈనెల 5న,రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్: నవంబర్ 03 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా ఈనెల 05 న,(బుధవారం) ఉ:10:30 గం.లకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిదంగా సత్య సాయి సేవా సమితి,రామాలయ భజనమండలి మహిళా సభ్యులచే ప్రత్యేక సామూహిక భజనను ఏర్పాటు చేస్తున్నట్లు ఉన్నాయన్నారు. వ్రతాలలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఇతర వివరాలకు 9440981253, 9440075238 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## కేటి దొడ్డి ఎస్సై పి శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



గద్వాల నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలానికి శనివారం నూతన ఎస్సైగా పి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం తెలుసుకున్నా కేటి దొడ్డి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె గువ్వలదిన్నె జంబయ్య మాదిగ సోమవారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై పి శ్రీనివాసుల ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ, మండల పరిధిలోని శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని అన్నారు. అదే విదంగా ఎమ్మార్పీఎస్ నాయకులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పాగుంట కర్ణప్ప మాదిగ,పెద్ద రెడ్డి మాదిగ, అంపన్న మాదిగ,ఇర్కిచేడు అధ్యక్షులు లక్ష్మన్న మాదిగ,వీరేష్ మాదిగ,నర్సింహా మాదిగ,హన్మంతు మాదిగ,మాశప్ప మాదిగ,గోపి మాదిగ పాల్గొన్నారు.

## వినియోగదారుల పట్ల సేవభావంతో ఉండాలి

### ఏ డి ఈ శంకరయ్య



కల్వకుర్తి, నవంబర్ 3 ( ప్రజా జ్యోతి ) : విద్యుత్ వినియోగదారుల పట్ల సేవభావంతో మెలుగాలని ఎడిఈ శంకరయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఎడి శంకరయ్య మాట్లాడుతూ వివిధ సేవల కోసం వచ్చే విద్యుత్ వినియోగదారులతో మర్యాపూర్వకంగామెలగాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. అలాగే విద్యుత్ వినియోగదారుడు సంస్థపై ఆధారపడటం లేదు. మనమే వారిపై ఆధాపడ్డామనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారుల పట్ల స్నేహపూర్వంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖలో సెక్షన్ ఆఫీసర్లు కీలకమని, పౌరసేవా పత్రం ప్రకారం విధులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్ పరంగా వారు ఎదుర్కొంటున్న 9 సమస్యలపై ఫిర్యాదులు అందచేశారు. అందులో రెండు ఫిర్యాదులను వెంటనే పరిష్కారించామని విద్యుత్ ఎడిఈ శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ శంకర్, ఏఈలు శ్రీనివాస్ నాయక్, సాయన్న గౌడ్, మేఘనాథ్, జానకిరామ్ నాయక్, వెంకటేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా విజిట్ చేసిన మండల అధికారి ఎంఈఓ.



కొల్లాపూర్ నవంబర్ 3 ప్రజా జ్యోతి. యూ పి పి ఎస్. మాధవరావ్ పేట మొదలవు పాఠశాలలను ఆకస్మికంగా విసిట్ చేయనైనది. ఆ పాఠశాలల యొక్క విద్యార్థుల పర్ఫామెన్స్ ను3.4. 6.7. తరగతులను అయిన పాటల నుండి ప్రశ్నలు అడగడము, విద్యార్థుల నోట్స్ చూడనైనది. విద్యార్థుల హాజరు శాతము ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మిడ్ డే మిల్ రిజిస్టర్ మిగతా అన్ని రిజిస్టర్లను కూడా చూడనైనది. విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చినట్లు ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థవంతముగా బోధించాలని, ఆదేశించారు. విద్యార్థుల మిడ్డే మీల్స్ ను కూడా పరిశీలించి, విద్యార్థులకు వేడి భోజనం అందించాలని సూచించారు. వారు వండిన విద్యార్థులు భుజిస్తున్న ఆహారాన్ని ఎంఈఓ టేస్ట్ చేయడం జరిగినది. సాంబారులో కొద్దిగా కూరగాయలు ఉండునట్లు చూడాలని వంట చేసేవారికి ఎంఈఓ ఆదేశించారు.

## బావిలో పడి మహిళా మృతి



వీపన గండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. బావిలో పడి మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో చోటుచేసుకుంది . గ్రామస్తులు ఎస్ఐ రాణి తెలిపిన వివరాల ప్రకారం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సింగన మోని అంజనమ్మ వయసు 50 సంవత్సరాలు గ్రామంలో మంచినీళ్ల బావిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది మృతురాలికి కుమారుడు కూతురు ఉన్నారు. కుమారుడు ఎల్ల స్వామి, హైదరాబాదులో మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు దగ్గర నుండి అంజనమ్మ ఇటీవల గ్రామానికి రావడం జరిగింది. ఆదివారం సాయంత్రం బావిలో ప్రమాదవశాత్తు పడి సోమవారం తెలడంతో గ్రామస్తులు గుర్తించారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించడం జరిగిందని ఎస్సై రాణి తెలిపారు.